క్లుప్తంగా

నేడు మంత్రి పొంగులేటి పర్యటన

నేలకొండపల్లి: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం మండలంలో పర్యటించనున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సోమవారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ముజ్జుగూడెంలో పశు వైద్యశాల ప్రారంభం, 4.30 గంటలకు నేలకొండపల్లిలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, 5 గంటలకు బైరవునిపల్లిలో బీటీ రోడ్డుకు, 5.30 గంటలకు బోదులబండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, 6 గంటలకు చెన్నారంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 552 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన పేద విద్యార్థిని చామకూరి గాయత్రికి పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంపాటి బాబూరావు సోమవారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మంజూరు పత్రాలు అందిస్తున్న దయాకర్‌రెడ్డి

నేలకొండపల్లి: ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతీ ఇంటికి చేరాలని మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని చెరువుమాధారం, మంగాపురంతండా, మంద్రాజుపల్లి, సదాశివపురం, నేలకొండపల్లి గ్రామాల్లో పర్యటించారు. నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణాలకు శంకుస్థాపన, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ఆటోడ్రైవర్లకు కార్డులు

ఖమ్మంవన్‌టౌన్: ఐఎన్‌టీయూసీ వర్కర్స్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు యూనియన్ గుర్తింపు కార్డులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. విప్లవ్‌కుమార్, జంగిలి ప్రసాద్, తోట సైదులు, నగేశ్, రామకృష్ణ, పాషా, ప్రభాకర్, మొహరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఖమ్మంలీగల్: న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అడ్వకేట్ ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్ నేషనల్ కమిటీ ప్రెసిడెంట్ తాళ్లూరి దిలీప్‌చౌదరి కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఖమ్మంలో ఆయన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. 2019 తర్వాత ఎన్‌రోల్‌మెంట్ చేసుకున్న న్యాయవాదులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఇందుకోసం రూ.100 కోట్ల రివాల్వింగ్ ఫండ్ విడుదల చేయాలని కోరారు.

న్యాయవాది వర్ధంతి

సీనియర్ న్యాయవాది కొండపల్లి ఉత్తమ్‌కుమార్ 4వ వర్ధంతిని సోమవారం జిల్లా బార్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో తొండపు వెంకటేశ్వరరావు, గద్దల దిలీప్‌కుమార్, కొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	భైరవం, ఖలేజా
వినోద	సింగిల్
సాయిరాం	కేసరి చాప్టర్ 2
శ్రీనివాస	ఖలేజా
ఆదిత్య	కరాటే కిడ్: లెజెండ్స్

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	38		20
కాకర	56	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	50	తోటకూర	2
దొండ	24		10
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	96		20
గోరుచిక్కుడు	50	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

ఘనంగా ‘ఆవిర్భావ’ వేడుకలు

తెలంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి వేడుకల్లో పాల్గొన్న మేయర్ పునుకొల్లు నీరజ జాతీయ జెండా ఎగురవేశారు.

–ఖమ్మంమయూరిసెంటర్

అమరవీరుల స్తూపం వద్ద నివాళులు..

పెవిలియన్ మైదానం వద్ద అమరవీరుల స్తూపానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్ నివాళులర్పించారు. పలు పార్టీల నేతలు, తెలంగాణ ఉద్యమకారులు అమరవీరులకు నివాళులర్పించి, తెలంగాణ ఉద్యమాన్ని స్మరించుకున్నారు.

కూసుమంచి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాలేరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి రమేష్ బాబు జాతీయ జెండా ఎగురవేశారు. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అమరుల ఆకాంక్షలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలన్నారు. క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతరాములు, సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా పలు కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలు ఎగురవేశారు.

కోర్టులో..

ఖమ్మంలీగల్: స్థానిక కోర్టులో మహిళా కోర్టు న్యాయాధికారి శీనయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. న్యాయమూర్తులు బిక్కం రజని, నాగలక్ష్మితోపాటు వెంకటేశ్వరరావు, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

రఘునాథపాలంలో..

రఘునాథపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి పురంధర్ జాతీయజెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ అశోక్ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేత, పోలీస్ స్టేషన్‌లో సీఐ ఉస్మాన్ షరీఫ్ ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ సెక్రటరీలు జెండా ఆవిష్కరించారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం: పోలీస్ స్టేషన్‌లో సీఐ జనార్దన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విల్సన్, సీహెచ్‌సీలో డాక్టర్ కృపాఉషశ్రీ జాతీయ జెండా ఆవిష్కరించారు.

నేలకొండపల్లిలో..

నేలకొండపల్లి: మండలంలో నిర్వహించిన వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేశ్, కడియాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ కార్యాలయంలో..

ఖమ్మంమామిళ్లగూడెం: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వెలిగేటి చంద్రమోహన్, సాధినేని జనార్దన్‌రావు, రాయల వెంకటేశ్వర్లు, గోవర్ధన్‌రావు, మూలగుండ్ల శ్రీహరి, కేదాసు నర్సయ్య, జల్లా వెంకటేశ్వర్లు, తాత రాఘవయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంస్పోర్ట్స్: సర్దార్ పటేల్ స్టేడియంలో డీవైఎస్‌ఓ టి.సునీల్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించగా.. ఉదయ్‌కుమార్, ఎండీ గౌస్, ఎండీ అక్బర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరులస్తూపం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కలెక్టర్, సీపీ, మేయర్



ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న కృష్ణారావు, శ్రీశైలం



తిరుమలాయపాలెం: జెండావందనం చేస్తున్న సీఐ జనార్దన్, ఎస్ఐ జగదీశ్



నేలకొండపల్లి: జెండా ఎగురవేస్తున్న మార్కెట్ చైర్మన్ వి.సీతారాములు



ఖమ్మంస్పోర్ట్స్: జెండాఎగురవేస్తున్న డీవైఎస్‌ఓ



జెండాకు వందనం చేస్తున్న మేయర్ నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, అధికారులు



అమరవీరులస్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు



ఆర్టీసీ ఖమ్మం ఆర్‌ఎం కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు



కూసుమంచి: మంత్రి క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ప్రత్యేకాధికారి రమేశ్



ఖమ్మంలీగల్: కోర్టులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి శీనయ్య



రఘునాథపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేక అధికారి పురంధర్



ఖమ్మంసహకారనగర్: జెండా ఆవిష్కరిస్తున్న గుంటుపల్లి శ్రీనివాసరావు తదితరులు



కామేపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..



ఖమ్మంమామిళ్లగూడెం: జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న వెలిగేటి చంద్రమోహన్



ఖమ్మంవన్‌టౌన్: జెండా ఆవిష్కరణ చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

నమ్మకాన్ని వమ్ము చేయం..

- అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా కృషి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంవన్‌టౌన్: మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని, అసలైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆకాంక్షను 2014లో యూపీఏ చైర్‌పర్సన్‌గా ఉన్న సోనియాగాంధీ నెరవేర్చారని, పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. రూ.33 వేల కోట్లతో రైతు రుణ మాఫీ, రైతుభరోసా అందించామని, దేశంలో ఏ ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందించడం లేదని, ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం లాంటి ఎన్నో చారిత్రక పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాల నేతల ఇంట్లోనే కుంపటి పెట్టుకుని తమపై ఏడుస్తున్నారని దుయ్యబట్టారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ.. అమ్మాయి పుడితే పండుగ లాంటి వాతావరణం ఉండాలన్న ఉద్దేశంతో మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళి, గజ్జెల లక్ష్మి, మానుకొండ రాధాకిశోర్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా మాట్లాడారు. అనంతరం రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. అలాగే, మెప్మా కింద 178 మహిళా సంఘాలకు రూ.10 కోట్ల విలువైన బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను మంత్రి అందించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షారైన, డిప్యూటీ సీఈఓ నాగపద్మజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఖమ్మంవన్‌టౌన్: మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని వీడీవోస్ కాలనీలో ఉన్న సాయిబాబా మందిరం 15వ వార్షికోత్సవం సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

సంక్షేమం, అభివృద్ధికి చర్యలు

ఖమ్మంరూరల్: ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డీఓ జి.నర్సింహారావు తెలిపారు. మండలంలోని నాయుడుపేటలో గల టీసీవీరెడ్డి ఫంక్షన్‌హాల్లో సోమవారం రాత్రి జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను పూర్తి పారదర్శకంగా అందిస్తున్నామని తెలిపారు. తొలుత సాంస్కృతిక కళాకారులు నిర్వహించిన కళారూపాలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, తహసీల్దార్ పి.రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డర్ మార్పు.. అవాక్కయిన బాధితుడు

నేలకొండపల్లి: యాప్‌లో చెప్పులు ఆర్డర్ పెడితే.. ఒక పాత చెప్పును బాక్స్‌లో పంపారు. మండలంలోని బోదులబండ గ్రామానికి చెందిన సీతారాములు ఓ యాప్‌లో రూ.4 వేల విలువైన చెప్పులను ఎంపిక చేసుకుని ఆర్డర్ పెట్టారు. సోమవారం అతడి ఆర్డర్ రావడంతో బాక్స్‌ను తెరిచి చూడగా ఒక పాత చెప్పును పంపించారు. దీంతో సీతారాములు అవాక్కయ్యాడు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ

రఘునాథపాలెం: జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో రఘునాథపాలెంలోని గిరిజన గురుకుల ప్రతిభా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు. కళాశాల నుంచి 24 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు హాజరవగా 18 మంది ఉత్తమ ర్యాంకులు సాధించారని వెల్లడించారు. ఈ మేరకు కె.మన్యం ఆలిండియాస్థాయిలో 337వ ర్యాంక్ సాధించగా, పి.ప్రశాంత్ 476, పి.విఘ్నేశ్వర్ 962, ఎం.రాంచరణ్ 964, ఆర్.భానుకుమార్ 984 ర్యాంకు సాధించారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ నరసింహారావు, అధ్యాపకులు శివశంకరాచారి, సత్యనారాయణ, ప్రవీణ్, హరీశ్, రమేశ్, వెంకటరెడ్డి, రమ్య తదితరులు అభినందించారు.



కె.మన్యం



పి.విఘ్నేశ్వర్



పి.ప్రశాంత్



ఎం.రాంచరణ్



ఆర్.భానుకుమార్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కూసుమంచి: పాలేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ తావుర్యా తెలిపారు. మల్లాయిగూడెం, జుజుల్‌రావుపేట, హట్యాతండా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

విశ్వేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్ రోడ్డులోని శ్రీవిశాలాక్షి సమేత శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. భక్తులు సమర్పించే విరాళాలతో ప్రతీ సోమవారం అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ బాధ్యుడు, కార్పొరేటర్ నాగండ్ల కోటి తెలిపారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఖమ్మంఅర్బన్/ఖమ్మంమామిళ్లగూడెం: ప్రజలను మోసం చేసే విధానాలతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు విమర్శించారు. ఖమ్మంలో సోమవారం జరిగిన పార్టీ మహాసభలో ఆయన పాల్గొనగా, తొలుత సీపీఐ పతాకాన్ని జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్ ఆవిష్కరించారు. అనంతరం నానబాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక, ఉగ్రవాదుల దాడులను సైతం స్వార్థ రాజకీయాలకు వాడుకుంటోందని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందన్నారు. ఈ నేపథ్యాన ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యమని తెలిపారు. కాగా, పార్టీ నాయకుడు టీవీ చౌదరి వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద హేమంతరావు నివాళులర్పించారు. తొలుత తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దండి సురేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్కే జానీమియా, పగడాల మల్లేశ్, ఏనుగు గాంధీ, వెంకటేశ్వర్లు, వరదా నర్సింహారావు, పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, యర్రా బాబు, మహ్మద్ సలాం, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేశ్, సాంబశివరెడ్డి, వీరన్న, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హేమంతరావు

నగరం క్లీన్ అండ్ గ్రీన్..

- పారిశుద్ధ్య నిర్వహణకు ఆధునిక వాహనాలు
- ఇప్పటికే అందుబాటులో స్వీపింగ్ మిషన్లు, జటాయువు
- కేఎంసీకి కొత్తగా 19 కొత్త ట్రాక్టర్లు
- ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన మేయర్, కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో రోజురోజుకూ విస్తరిస్తున్న జనాభా, పెరిగిపోతున్న వ్యర్థాల సేకరణ, వాటి పారవేత నగరపాలక సంస్థకు పెద్ద సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పర్చేందుకు ఆధునిక సాంకేతికతతో కూడిన వాహనాలను కేఎంసీ అధికారులు సమకూర్చుకుంటున్నారు. అందులో భాగంగా స్వీపింగ్ మిషన్లు, జటాయువులను ఇప్పటికే ఏర్పాటు చేసుకోగా.. తాజాగా కొత్తగా 19 ట్రాక్టర్లను కేఎంసీ అధికారులు కొనుగోలు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగర పారిశుద్ధ్య విభాగానికి కొత్తగా వచ్చిన 19 ట్రాక్టర్లను సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు. అలాగే, వంద రోజుల ప్రణాళికలో రాష్ట్రంలోనే ఖమ్మం మొదటి స్థానంలో నిలిచేలా భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, కార్పొరేటర్లు ప్రతిజ్ఞ చేసి, మానవహారం నిర్వహించారు.

పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు..

ఇటీవలి కాలంలో పారిశుద్ధ్య పనుల కోసం అధికారులు పలురకాల ఆలోచనలు చేస్తూ ఫలితాలను సాధిస్తున్నారు. ప్రధాన రోడ్లను ఊడ్చి పోగుచేసిన వ్యర్థాలను జటాయువుల ద్వారా ఎత్తుతున్నారు. ఇక స్వచ్ఛ ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలకు డంపింగ్‌యార్డ్ వరకు వెళ్లకుండానే డంపర్ వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. కాంట్రాక్టర్ నిర్వహణలో ఉండే ట్రాక్టర్లను పక్కన పెట్టి కేఎంసీకి సొంతంగా ట్రాక్టర్లను కొనుగోలు చేయడంతో పారిశుద్ధ్యం మరింత మెరుగు పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ట్రాక్టర్లు నగరంలోని సందులతోపాటు శివారు ప్రాంతాలకు కూడా చేరుకుని చెత్తను సేకరించడానికి దోహదపడనున్నాయి.




ట్రాక్టర్లు ప్రారంభించాక వంద రోజుల ప్రణాళికపై ప్రతిజ్ఞ చేస్తున్న మేయర్ నీరజ, అభిషేక్, ఉద్యోగులు

రూ.1.95 కోట్లతో ట్రాక్టర్లు

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యాన్ని మరింత పటిష్టం చేయడానికి, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి కేఎంసీకి కొత్త ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. రూ.1.95 కోట్ల ఖర్చుతో 19 ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ఇంజన్లతో పాటు ట్రక్కులను ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.


పరిశుభ్రమైన వాతావరణమే లక్ష్యం



ఖమ్మం నగర ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించే లక్ష్యంతో కొత్త ట్రాక్టర్లను కొనుగోలు చేసి ప్రారంభించుకున్నాం. నగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కొత్త ట్రాక్టర్లతో చెత్త సేకరణ మరింత వేగవంతంగా జరుగుతుంది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో, సుందరీకరణలో కీలక పాత్ర పోషిస్తుంది.

–పునుకొల్లు నీరజ, మేయర్

లోపాలకు తావులేకుండా..



కొత్త ట్రాక్టర్లను నగరంలోని అవసరమైన డివిజన్లకు కేటాయిస్తాం. పారిశుద్ధ్య సిబ్బందికి వాటి నిర్వహణపై పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తాం. ప్రజలు కూడా తడి, పొడి చెత్తగా వేరు చేసి వాహనాలకు అందించాలి. నగర పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరుతున్నాం. అందరి సహకారంతో ఖమ్మంను స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దుతాం.

–అభిషేక్ అగస్త్య, కమిషనర్